తెలుగు దినపత్రిక

RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

సంపుటి : 22 సంచిక : 331 | గురువారం నవంబర్ 07 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5


యంగ్ చాప్ నందమూరి తారక రామారావు స్పెషల్ పోస్టర్ విడుదల


పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన డైరెక్టర్

8 లో..

## ఇదండీ..కబురు..




చెరువుల్లో చేప పిల్లల్ని వదలమంటే ఏం వదులుతున్నాడో చూడు!




# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

కబురు, హైదరాబాద్ నవంబర్ 6

రెండో విడత ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఈనెల 14న మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. అదే రోజున 15వేల మందితో కార్యక్రమం చేపట్టనున్నట్లు సీఎం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పనులను వచ్చే విద్యా సంవత్సరంలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు.

సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కులగణన సర్వే చేస్తోందని సీఎం చెప్పారు. రాష్ట్రంలో 21వేల మంది టీచర్లకు పదోన్నతులు కల్పించడంతో పాటు.. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు.

చదువుతో పాటు నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని. అందుకే విద్యార్థి, నిరుద్యోగుల కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు సీఎం వివరించారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామన్నారు. చదువుతో పాటు విద్యార్థులను క్రీడల్లోనూ ప్రోత్సహించేలా ప్రయత్నిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనమవుతాయని, గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా డయల్ 100కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, రామసాయం రఘురాం రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కబురు, హైదరాబాద్ నవంబర్ 6

బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని తెలిపారు. ప్రజాభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన బ్యాంకర్ల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. జిహెచ్ఎంసి, టౌన్ ప్లానింగ్ లాంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తుందని డిప్యూటీ సీఎం చెప్పారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, పార్కులు, చెరువులు అక్రమణలు చూస్తుందని తెలిపారు భట్టి విక్రమార్క..

# హైడ్రా భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదు..

## బ్యాంకర్లు ఆందోళన చెందకండి: భట్టి విక్రమార్క

స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని నిర్ణయించామని.. వీలైతే అంతకుమించి వడ్డీ లేని రుణాలు ఇస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలని, రుణాలు ఇచ్చేందుకు నిబంధనలు సరళతరం చేయాలని కోరారు. స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన రుణాల రికవరీ 98 శాతానికి పైగా ఉందని.. బ్యాంకర్లు మహిళా సంఘాలకు తక్కువ వడ్డీతో.. ఎక్కువ మొత్తంలో రుణాలు ఇవ్వాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లోని సంఘాలు దాదాపు 200 కోట్ల వరకు రుణాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని.. వాటిని మాఫీ చేయడం లేదంటే వన్ టైం సెటిల్మెంట్ చేసే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు.సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలకు బ్యాంకర్లు సహకరిస్తే.. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందన్నారు భట్టి విక్రమార్క. హైదరాబాదులో 3వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించామన్నారు డిప్యూటీ సీఎం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణను గొప్ప రాష్ట్రంగా, ప్రోగ్రెసివ్ స్టేట్‌గా ముందుకు తీసుకువెళ్లాలనుకుంటున్నామని ఇందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.



# తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

- సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది
- దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు
- జీహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం

కబురు, హైదరాబాద్ నవంబర్ 6

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం పంచాయితీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారన్నారు.

మిగతాది 2లో

# నా ప్రియ మిత్రుడు ట్రంప్‌కు శుభాకాంక్షలు.. ప్రధాని మోదీ విషెస్..



2 లో

కబురు, హైదరాబాద్ నవంబర్ 6

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ చరిత్రాత్మక విజయం సాధించారని X లో ట్వీట్ చేశారు. తమ మైత్రి వల్ల భారత్-అమెరికా బంధం బలోపేతం అవుతుందని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజల జీవితాలు మెరుగుపరుద్దమని, ప్రపంచ శాంతి, సుస్థితర, శ్రేయస్సు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయ దుందుభి మోగిస్తున్నారు. ట్రంప్ మ్యాజిక్ ఫిగర్ 270 దాటేశాడు.. స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ సత్తా చాటారు. ఈ ఫలితాలపై ట్రంప్ కూడా స్పందించాడు. తన జీవితంలో ఇలాంటి క్షణం ఎప్పుడూ చూడలేదని, అమెరికా ప్రజల కష్టాలు తీరబోతున్నాయని చెప్పారు. అమెరికా ప్రజలు ఇలాంటి విజయాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. అమెరికాకు పూర్వవైభవం తెస్తానని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు సమగ్ర సర్వే



కబురు, హైదరాబాద్ నవంబర్ 6

తెలంగాణలో రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రారంభించామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సర్వే ఆధారంగా న్యాయపరంగా హక్కును కల్పించనున్నట్లు చెప్పారు. ఈ సర్వేతో రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు పోతాయని అపోహలు చెందుతున్నారని, ఏ కార్డులు పోవని సంక్షేమ పథకాలను అభివృద్ధి చేసేందుకే ఈ సర్వే చేస్తున్నామని మంత్రి వివరించారు.

02



# ఢిల్లీలో పరిస్థితి దారుణం

## రోజురోజుకూ గాలిలో తగ్గుతున్న నాణ్యత

కబురు, న్యూఢిల్లీ, నవంబర్ 6

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. రోజురోజుకూ కాలుష్యం తీవ్రమవుతోంది. కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యయునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది.

02

# ప్రజలు ఇబ్బందులు పడుతుంటే..మీరేం చేస్తుండ్రు

- నిద్రమత్తు వీడి.. రోడ్లను రిపేర్లు చేయండి
- ఆర్అండ్ బీ అధికారులపై కోమటిరెడ్డి సీరియస్
- ఇకనుంచి ప్రతివారం రివ్యూ చేయాలని ఆదేశం



మిగతాది 2లో

కబురు, హైదరాబాద్ నవంబర్ 6

వర్షాలకు రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రిపేర్లు చేయకుండా నిర్లక్ష్యం చేయడం ఎందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్అండ్ బీ ఆఫీసర్లపై అగ్రహం వ్యక్తం చేశారు.



## కులవివక్షను పోగొట్టడానికే కులగణన సర్వే

కబురు, హైదరాబాద్ నవంబర్ 6

రాష్ట్రంలో కుల వివక్షను పోగొట్టడానికే కుల గణన సర్వే చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన 'మంత్రులతో ప్రజల ముఖాముఖి' కార్యక్రమంలో మాట్లాడారు.

02

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# ఆగని ఆగడాలు

ఎంత గట్టిగా చెప్పినా, ఎన్నిసార్లు నిరసన తెలిపినా భారత్‌కూ, భారతీయులకూ



వ్యతిరేకంగా కెనడాలో ఆగడాలు ఆగడం లేదు. ఈ ఉత్తర అమెరికా దేశంలో ఆదివారం జరిగిన సంఘటనలు అందుకు తాజా నిదర్శనం. టొరంటోకి దాదాపు 50 కిలోమీటర్ల దూరంలోని బ్రాంప్టన్‌లో హిందూ సభ ఆలయం వద్ద పసుపుపచ్చ ఖలిస్తానీ జెండాలు ధరించిన మూకలు హిందూ భక్తులతో, భారతదేశ జెండాలు ధరించినవారితో ఘర్షణకు దిగి, దాడి చేసిన ఘటన ముక్తకంఠంతో ఖండించాల్సిన విషయం. భారత దౌత్యాధికారులు ప్రార్థనా మందిరాన్ని సందర్శిస్తున్నప్పుడు జరిగిన ఈ వ్యవహారాన్ని భారత్ తీవ్రంగా పరిగణించింది.మన ప్రధాని, విదేశాంగ మంత్రి తమ నిరసనను కటువుగానే తెలిపారు. ఖలిస్తానీ మద్దతుదారులైన 25 మంది ఎంపీల అండతో ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో సైతం తప్పనిసరి పరిస్థితుల్లో ఈ ఘటన ఖండించాల్సి వచ్చింది. అయితే, సాక్షాత్తూ ట్రూడో ప్రాతినిధ్యం వహిస్తున్న లిబరల్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు చంద్ర ఆర్య ఇదంతా ఖలిస్తానీ తీవ్రవాదుల పని అనీ, వారు లక్ష్మణ రేఖ దాటారనీ పేర్కొనడంతో సమస్యకు మూలకారణం సర్కారు వారి సొంత వైఖరిలోనే ఉందని కుండబద్దలు కొట్టినట్టయింది. సీనియర్ సిటిజన్లయిన భారతీయ, కెనడియన్లకు లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వడానికి స్థానిక హిందూ సభ మందిరంతో కలసి భారత అధికారులు దౌత్య శిబిరం నిర్వహించిన సందర్భంలో తాజా ఘటనలు జరిగాయి. ఇది మరీ దుస్సహం. అటు బ్రాంప్టన్‌లోని హిందూ సభ మందిరం, ఇటు సర్రీ లోని లక్ష్మీనారాయణ ఆలయం వద్ద జరిగిన ఘర్షణల్ని చెదురుమదురు ఘటనలు అనుకోలేం. భారత, హిందూ ధర్మ వ్యతిరేక ధోరణితో హిందూ దేవాలయాలను లక్ష్యంగా చేసుకొని అల్లరి మూకలు కొన్నేళ్ళుగా దౌర్జన్యాలకు దిగుతున్న వార్తలు తరచూ వింటూనే ఉన్నాం. భారత్‌కు వ్యతి రేకంగా, ఖలిస్తాన్‌కు అనుకూలంగా మందిరాల వద్ద గోడలపై రాతలు రాస్తున్న వైనం మీడియాలో చూస్తూనే ఉన్నాం. కెనడాతో భారత్ తన నిరసన తెలిపి, అక్కడి భారతీయులు, ఖలిస్తానీ అనుకూలే తరుల భద్రత గురించి ఆందోళన వ్యక్తం చేసినా ఫలితం కనిపించట్లేదు. ట్రూడో సర్కార్ చిత్తశుద్ధి లేమికి ఇది అద్దం పడుతోంది. కెనడాలో ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన మతధర్మాన్ని స్వేచ్ఛగా, సురక్షితంగా పాటించే హక్కుందని ఆ దేశ ప్రధాని పైకి అంటున్నారు. కానీ లోలోపల సర్కారీఅండ చూసుకొనే ఆ దేశంలో మందిరాలపై ఖలిస్తానీ దాడులు పెరుగుతున్నాయనేది చేదు నిజం. కెనడాలోని పరిణామాలు ఇతరులకేమో కానీ, భారత్‌కు మాత్రం ఆశ్చర్యకరమేమీ కాదు. నిజం చెప్పాలంటే కొంతకాలంగా, మరీ ముఖ్యంగా గడచిన నాలుగేళ్ళుగా వేర్పాటువాద ఖలిస్తానీ మద్దతుదారులకు కెనడా ఒక కేంద్రంగా తయారైంది. భారత వ్యతిరేకులైన ఈ తీవ్రవాదులకు కెనడా ఆశ్రయం ఇవ్వడమే కాక, వారికి రక్షణగా నిలుస్తోంది. భారత్‌లో హింస, భయాందోళనల్ని వ్యాపింపజేస్తూ, ఆయుధాలు అందిస్తున్నట్టుగా వీరిలో చాలామందిపై భారత అధికారులు ఇప్పటికే క్రిమినల్ కేసులు పెట్టారు. అయినా సరే, డిజిటల్ మీడియా సహా వివిధ వేదికలపై ఖలిస్తాన్‌కు మద్దతుగా నిలుస్తూ, భారత వ్యతిరేక ప్రకటనలు చేస్తున్నవారిని కెనడా ప్రభుత్వం ఇంటి అల్లుళ్ళ కన్నా ఎక్కువగా చూసుకుంటోంది. నిజానికి, భారత ప్రభుత్వం కరడుగట్టిన గ్యాంగ్‌స్టర్లు ఏడుగురి పేర్లను గత ఏడాదే కెనడాకు అందజేసింది. జస్టిన్ ట్రూడో సర్కారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు కూర్చుంది. వీటన్నిటి పర్యవసానమే... ఇప్పుడు కెనడాలో హిందువులపై జరుగుతున్న దాడులు. అల్లరి మూకలకు ఆశ్రయం ఇవ్వడం వల్లనే ఇలాంటి హింసాత్మక ఘటనలకు కెనడా నెలవుగా మారిందని ఇప్పుడు ప్రపంచానికి తేటతెల్లమైంది. హిందువులందరూ భారత్‌కు తిరిగి వెళ్ళిపోవాలని ఖలిస్తానీ గురుపథ్‌వంత్ సింగ్ పన్నూ గత ఏడాది బాహాటంగానే హెచ్చరించారు. మొన్నటికి మొన్న దీపావళి జరుపుకోరాదనీ బెదిరించారు. బ్రాంప్టన్, వాంకూవర్‌లలో ఖలిస్తానీ మద్దతుదారులు భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్యో దంతాన్ని ఉత్సవంలా చేసుకున్నారు. ఇంత జరుగుతున్నా ట్రూడో సర్కార్ మాటలకే తప్ప చేతలకు దిగలేదు. ఆగడాలను ఆపే ప్రయత్నం చేయనే లేదు. తాజా ఘటనల్లో ఖలిస్తానీ అల్లరి మూకలను ఆపే బదులు కెనడా స్థానిక పోలీసులు మౌనంగా చూస్తూ నిల్చొని, బాధిత హిందూ భక్తులపైనే విరుచుకుపడడం విడ్డూరం. కొందరు పోలీసు ఉద్యోగులు సాధారణ దుస్తుల్లో ఖలిస్తానీ జెండాలతో తిరగడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. రక్షకభటులు ఓ వర్గానికి కొమ్ముకాయడం ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు లేకుండా జరిగే పని కాదు. ఇది భారతీయ కెనడియన్ల భద్రతపై ఆందోళన రేపే అంశం. ట్రూడో అధికారంలోకి వచ్చాక భారత, కెనడా సంబంధాలు అంతకంతకూ క్షీణిస్తూ వస్తున్నా యనేది బహిరంగ రహస్యం. గత ఏడాది కాలంగా సాక్ష్యాధారాలు చూపకుండా భారత్‌పై కెనడా ఆరోపణలు, మన దేశ ప్రతి విమర్శలు, మొన్న అక్టోబర్‌లో దౌత్యాధికారుల పరస్పర బహిష్కరణ దాకా అనేక పరిణామాలు సంభవించాయి. వచ్చే ఏడాది జరిగే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ట్రూడో ఓటు బ్యాంక్ రాజకీయాలు చేయడానికే మొగ్గు చూపడం చివరకు ద్వైపాక్షిక సంబంధాలు ఇంతగా దెబ్బతినడానికి కారణమవుతోంది. ప్రజాస్వామ్యంలో స్వాతంత్ర్యం, భావప్రకటన స్వేచ్ఛ ఉండాల్సిందే కానీ, దాని మాటున తీవ్రవాదుల ఇష్టారాజ్యం సాగనిద్దామనే ధోరణి సరైనది కాదు. ఈ వైఖరి పోనుపోనూ భారత, కెనడా ద్వైపాక్షిక సంబంధాలకే కాదు... చివరకు భవిష్యత్తులో కెనడా సొంత మనుగడకే ముప్పు తేవచ్చు. పాలు పోసి పెంచిన పాము మన ప్రత్యర్థిని మాత్రమే కాటు వేస్తుందనుకోవడం పిచ్చి భ్రమ. ట్రూడో సర్కార్ ఆ సంగతి ఇప్పటికైనా తెలుసుకొంటే

# తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

మొదటిపేజీ తరువాయి
ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు ఉన్నాయని.. సర్వే కోసం 87 వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకుపైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు. ఈ సర్వే ద్వారా వచ్చే డేటాతో అన్ని వర్గాల వారికి భవిష్యత్‌లో న్యాయం జరిగేలా చేస్తామన్నారు. కొందరు ఈ సర్వేను రాజకీయం చేయాలని చూస్తున్నారని.. వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రతిపక్షాలు తనను అడగాలని అన్నారు. ప్రజల సహకారం ఉంటేనే సర్వే సక్సెస్ అవుతుందని తెలిపారు. అందరి సలహా సూచనలు తీసుకున్న తర్వాతనే సర్వే ప్రశ్నలు తయారు చేశామన్నారు. ఆధార్ కార్డు వివరాలు ఆప్షనల్ మాత్రమే అని స్పష్టం చేశారు. ఎలాంటి పత్రాల జిరాక్సులు ఇవ్వాల్సిన అవసరం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానిక మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ , హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ అధికారులు హాజరయ్యారు.గ్రేటర్ హైదరాబాద్‌లో సర్వే కోసం 18, 723 మంది ఇన్యుమరెటర్లు, 1870 మంది సూపర్ వైజర్లను ప్రభుత్వం నియమించింది. గ్రేటర్‌లో నేటి నుంచి 8 వరకు అంటే.. రెండు రోజుల పాటు మొదట ఇంటింటికి వెళ్లి సర్వే సమాచారాన్ని సిబ్బంది ఇవ్వనుంది.

# ఢిల్లీలో పరిస్థితి దారుణం

మొదటిపేజీ తరువాయి
కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. దేశ రాజధాని నగరంలో బుధవారం ఉదయం 8 గంటల సమయంలో గాలి నాణ్యత సూచి 358గా నమోదైంది. అలీపూర్‌లో ఏక్యూఐ 372గా, బావన ప్రాంతంలో 412, ద్వారకా సెక్టార్ 8లో 355, ముండ్కాలో 419, నజాఫ్‌గఢ్ ప్రాంతంలో 354, న్యూ మోతి భాగ్‌లో 381, రోహిణిలో 401, పంజాబి బాగ్‌లో 388, ఆర్కేపురంలో 373గా ఏక్యూఐ నమోదైంది. ఆయా ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో ఉన్నట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పేర్కొంది. కాలుష్యం నేపథ్యంలో విజిబులిటీ సైతం తగ్గింది. పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్మేసింది. వివేక్ విహార్, ఆనంద్ విహార్, ఇండియా గేట్ తదితర ప్రాంతాల్లో 500 మీటర్ల వరకు దృశ్యమానత తగ్గింది. పెరుగుతున్న కాలుష్యంతో ప్రజల కళ్లల్లో మంటలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులుపడుతున్నారు. ఈ క్రమంలో వైద్య నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచిస్తున్నారు. ఇంట్లోనే ఉండి యోగా, ప్రాణాయామం చేయాలని సూచిస్తున్నారు. ఢిల్లీలో వాయుకాలుష్యం పెరుగుతోందని ఢిల్లీ ప్రభుత్వ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ పేర్కొన్నారు. కాలుష్యాన్ని తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు. కాలుష్య స్థాయిని తగ్గించేందుకు సంబంధిత ఏజెన్సీలన్నీ చురుగ్గా పని చేస్తున్నాయని.. కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో శీతాకాల కార్యాచరణ ప్రణాళిక కింద వివిధ శాఖలు, ఏజెన్సీలు చేస్తున్న పనులను మంగళవారం సమీక్షించనున్నట్లు గోపాల్ రాయ్ పేర్కొన్నారు. ఇందులో అవసరాన్ని బట్టి తగిన చర్యలు తీసుకునేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు.గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనారోగ్య సమసల్యకు గురికావాల్సి వస్తోంది.

## కులవివక్షను పోగొట్టడానికే కులగణన సర్వే

మొదటిపేజీ తరువాయి
ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. ఈ సర్వేతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కులంతో భాజపాకు ఏం పని? అని ప్రశ్నించారు. రాహుల్ కులం తెలియాలంటే దేశంలో కులగణన చేయండి.. కుల పత్రంతో ఆయన ఇంటికి వెళ్తే చెబుతారని ఎద్దేవా చేశారు. భాజపా కొన్ని వర్గాలకే న్యాయం చేస్తుందని మంత్రి మండిపడ్డారు.

## రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు సమగ్ర సర్వే

మొదటిపేజీ తరువాయి
రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో ఈ సర్వేను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. సర్వే వివరాల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తామని మంత్రి తెలిపారు. సర్వేతో రేషన్‌కార్డులు పోతాయని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఈ మూడు రోజులపాటు మొదటి దఫాగా ఇంటింటికి స్టిక్కర్లు అంటిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ఇతర అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలు ఇబ్బందులు పడుతుంటే..మీరేం చేస్తుండ్రు

మొదటిపేజీ తరువాయి
ఇవాళ ఆర్అండ్ బీ అధికారులతో రివ్యూ మీటింగ్ అధికారుల తీరుపై మండిపడ్డారు. నిద్రమత్తు వీడి..దెబ్బతిన్న రోడ్లను వెంటనే రిపేర్లు చేయాలని ఆదేశించారు. మాటలు వద్దని రిజల్ట్ మాత్రమే కావాలని అధికారులపై ఫైర్ అయ్యాడు. మీరేమో ప్రతి రివ్యూలో రోడ్లు బాగున్నాయని చెబుతారు..ప్రజలు రోడ్లు బాగాలేవంటు న్నారని..ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి..నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ప్యాచ్ వర్క్ చేయడానికి ఇంత లేట్ ఎందుకు అవుతుందని ప్రశ్నించారు. పార్ట్ హెూల్స్ నింపకుండా ఏం చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల పనితీరుపై ఇకపై ప్రతివారం రివ్యూ చేయాలని చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ , స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందనను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.

## మంచిర్యాలలో విషాదం..కిచిడీ తిని 12 మంది విద్యార్థులకు అస్వస్థత..

ఇటీవలే ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏకంగా 60 మంది విద్యార్థులు కలుషిత ఆహారం తిని ఆసుపత్రిపాలైయ్యారు. వారం రోజులుగా చికిత్స తీసుకుంటున్న పదిమంది విద్యార్థుల పరిస్థితి ఇప్పటికి మెరుగుపడటం లేదు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మూడు రోజులుగా చికిత్స పొందుతున్న వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులను పరిస్థితి విషమించడంతో హుటాహుటిన హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటన జరిగిన మూడవరోజు ముగ్గురు విద్యార్థులకు పరిస్థితి విషమించడంతో ఇద్దరినీ హైదరాబాద్ నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. తాజాగా మరో నలుగురి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు.తాజాగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది. గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉదయం అల్పాహారంగా కిచిడీ తిన్న విద్యార్థుల్లో 12 మంది విద్యార్థులు వాంతులు విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. గుర్తించిన హాస్టల్ సిబ్బంది హుటాహుటిన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులను పరీక్షించిన వైద్యులు కలుషిత ఆహారం కారణంగానే అస్వస్థతకు గురైనట్టు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం 12 మంది విద్యార్థులకు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## నా ప్రియ మిత్రుడు ట్రంప్‌కు శుభాకాంక్షలు.. ప్రధాని మోదీ విషెస్..

మొదటిపేజీ తరువాయి
ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేస్తానని, తన గెలుపుతో అమెరికాకు మేలు జరుగుతుందన్నారు.స్వింగ్ రాష్ట్రాల్లో తాను ఊహించిన దానికంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని చెపుకొచ్చారు. తనకు 315కు పైగా ఎలక్టోరల్ ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తన విజయానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సెనెట్‌తో పాటు కాంగ్రెస్‌లో కూడా తమకే ఆధిక్యమని ఉందన్నారు. కొత్త చట్టాలను తీసుకురావడానికి తమకు ఇబ్బందులు లేవని, అమెరికాకు స్వర్ణయుగాన్ని తీసుకొస్తామని చెప్పారు. అసాధ్యాన్ని అమెరికా ప్రజలు సుసాధ్యం చేశారన్నారు. ఎవరైనా చట్టబద్ధంగానే దేశంలోకి రావాలని, సరిహద్దులను నిర్ణయిస్తామన్నారు. మస్క్ సహా తన విజయం కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తన విజయంలో ఎలాన్ మస్క్‌దే కీలకపాత్ర ఉందని, అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలాన్ మస్క్ అని కొనియాడారు. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ తనకు సరైన ఛాయిస్ అని చెప్పుకొచ్చారు.

## మెట్రో ప్రయాణీకులకు గుడ్ న్యూస్.. ఇక టికెట్ బుకింగ్ మరింత ఈజీ..!



మెట్రోలో ప్రతిరోజు 5 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు.. అయితే టికెట్లు తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా రద్దీ సమయాల్లో ఈ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. మెట్రో ప్రయాణికులకు డిజిటల్ టెక్నాలజీని అందిపుచ్చుకొని మరింత వేగవంతమైన సేవలను అందించేందుకు ఎల్ అండ్ టీ మెట్రో సంస్థ గూగుల్ వాలెట్ టికెటింగ్ విధానాన్ని తీసుకొచ్చింది. ఆర్‌సీఎస్ చాట్‌తో మెట్రో టికెట్స్ కొనుగోలు చేయడానికి గూగుల్ వాలెట్ ద్వారా స్కాన్ చేసే వీలు కల్పిస్తున్నారు. ఈ కొత్త గూగుల్ వ్యాలెట్ టికెటింగ్ సర్వీస్‌ను మెట్రో ఎన్వీఎస్ రెడ్డి లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రోకు పెరుగుతున్న ప్రయాణికుల తాకిడి నేపథ్యంలో ఈ టికెటింగ్ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎలాంటి యాప్ అవసరం లేకుండా గూగుల్ వ్యాలెట్ ద్వారా ఒక్క మెసెజ్‌తో మెట్రో టికెట్స్ బుక్ చేసుకొవచ్చని తెలిపారు.బీల్ ఈజీ, రూట్ మొబైల్ లిమిటెడ్ సంస్థలు సంయుక్తంగా హైదరాబాద్ మెట్రో సంస్థతో కలిసి ఈ యూనిక్ టికెటింగ్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు సంస్థ ప్రతినిధులు.. ముందుగా గూగుల్ లెన్స్‌లోకి వెళ్లి స్కాన్ చేయాల్సి ఉంటుంది. అనంతరం లింక్ ఓపెన్ అవుతుంది. ఓపెన్ అయిన లింక్ ద్వారా మెట్రోలో ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణం చేయాలని అనేది మనం ఎంటర్ చేయాల్సి ఉంటుంది.. ఈ టికెట్ 15 నిమిషాలు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం ఫోన్ పే ద్వారా మెట్రో టికెట్లను తీసుకుంటున్నారు ప్రయాణికులు.. అయితే ఈ సిస్టం అందుబాటులోకి వస్తే చాలా సులభంగా ఎలాంటి యాప్ లేకుండా టికెట్లను పొందే సౌలభ్యం ప్రయాణికులకు ఉంటుంది. నూతన టెక్నాలజీతో ప్రయాణికులు మరింత సౌలభ్యంగా మెట్రోలో ప్రయాణించే అవకాశం లభిస్తుంది.



## తూకం వేసి రేషన్ బియ్యాన్ని అందించాలి...

**కబురు న్యూస్,బోధన్ నవంబర్06..**
బోధన్ ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుండి రేషన్ డీలర్లకు అందించే రేషన్ బియ్యాన్ని తూకం వేసి అందించాలని రేషన్ డీలర్ల సమాఖ్య నాయకులు కోరారు. బుధవారం బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఐఏఎస్ కు తమ సమస్యలు పరిష్కరించాలని రేషన్ డీలర్లు వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు నగేష్ మాట్లాడుతూ బోధన్ ఎం.ఎల్.ఎస్. పాయింట్ లో రేషన్ డీలర్లకు అందించే బియ్యం విషయంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎం.ఎల్.ఎస్. పాయింట్ లో సరైన తూకం లేకుండా బియ్యం అందించడంతో తమకు రెండు క్వింటాల్ల వరకు బియ్యం తక్కువ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎం.ఎల్ ఎస్. పాయింట్ ఇన్చార్జి, హమాలీలు కాంట్రాక్టర్లు కలిసి తమను అన్యాయానికి గురి చేస్తున్నారని వాపోయారు. ముందుగా పట్టణంలోని గంజ్ లో గల ఎం.ఎల్.ఎస్. పాయింట్ దగ్గర నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు భీష్మ గౌడ్, శ్రీనివాస్, సుదర్శన్, సనా పటేల్, నందుకుమార్, ప్రతాప్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి.. సబ్ కలెక్టర్ కిరణ్మయి



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 6**
బాన్సువాడ మండలంలోని బుడిమి సొసైటీ పరిధిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, ధాన్యం తేమశాతం చూసుకొని ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం తరలింపులో ఇబ్బందులు కలకుండా చూడాలని రైతులకు ఇబ్బందులు కలిగిస్తే వారిపై చర్యలు తప్పమన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్, సొసైటీ చైర్మన్ గంగుల గంగారం, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర కుల గణన సర్వేను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 6**
బాన్సువాడ పట్టణంలోని 18 వ వార్డులో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణ సర్వేను మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన కుల గణన సర్వేకు సర్వే కోసం ఇంటికి వచ్చిన ఎన్యుమారేటర్స్ అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం అందించి సమగ్ర కుల గణన సర్వేను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, కౌన్సిలర్ కాసుల రోహిత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బీన్ మోసిన్, మోతిలాల్, నాయకులు ఎజాస్, నర్సు గౌండ, ఆఫ్రోజ్, నార్ల ఉదయ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల విద్యాధికారి నాగయ్య...

**కబురు న్యూస్,బోధన్ నవంబర్06..**





బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను బోధన్ మండల విద్యాధికారి బుధవారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని చూసి విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఫండమెంటల్ లిటరేసి న్యూమరశిలో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, ఉపాధ్యాయుల తరగతి బోధనను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని మండల విద్యాధికారి నాగయ్య పేర్కొన్నారు.

# సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం....

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ జూబేర్

**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 6**
రాష్ట్ర ప్రభుత్వం సర్వేల పేరుతో ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను అందించకుండా కాలయాపన చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. బుధవారం ఆయన కబురు ప్రతినిధితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రజలకు అమలు కానీ హామీలను ఇచ్చి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ హామీలను అమలు పరుస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యారెంటీ హామీలను ఆటకెక్కించారన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని ప్రజాపాలన ద్వారానే ప్రజలందరికీ సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు అందిస్తామని చెప్పిన ప్రభుత్వము ఇటీవల డిజిటల్ సర్వే, ప్రస్తుతం సమగ్ర కుల గణన సర్వే పేరుతో కార్యక్రమాలు చేపడుతూ సంక్షేమ పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలకు రేషన్ కార్డులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్న ఇప్పటివరకు రేషన్ కార్డులు అందివ్వకపోగా, సర్వేల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల



నుండి దరఖాస్తులు తీసుకోవడానికే సరిపోతుందన్నారు. కుల గణన సర్వేలో 70 వరకు ప్రశ్నలు వేయడం, వ్యక్తిగత సమాచారం అడగడం ఎంతవరకు సమంజసమన్నారు

**రుణమాఫీ సాయం అందించలేని ప్రభుత్వం...**

రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు 40 శాతం కూడా రైతులకు రుణమాఫీ అందించలేదని, లక్ష పైబడిన వారికి ఇప్పటివరకు రుణమాఫీ కాలేదన్నారు. ప్రతి పంటకు క్వింటాలకు 500 బోనస్ ధర కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం కేవలం సన్న రకానికి 500 బోనస్ అందజేస్తామని రైతుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. రైతుబంధు గత ప్రభుత్వంలో 10000 రూపాయలు సకాలంలో అందిస్తే ఏలనగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు తాము అధికారంలోకి వస్తే ఎకరాకు 15000 ఇస్తామని చెప్పి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు భరోసా కు ఎగనామం పెట్టారన్నారు. రైతులను ఇబ్బందులు గురిచేసిన ప్రభుత్వం ఎక్కడ నిలబడలేదని, రైతులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే బాగుందని గుర్తు చేసుకుంటున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాలలో గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమన్నారు.

# రాష్ట్రంలోనే జిల్లా విద్యా వ్యవస్థను అగ్రస్థానంలో నిలబడతా...



**- ట్రస్మా జిల్లా నూతన అధ్యక్షులు కొడాలి కిషోర్..**

**కబురు న్యూస్,బోధన్ నవంబర్06..**
రాష్ట్రంలోనే జిల్లా విద్యా వ్యవస్థను అగ్ర స్థానంలో నిలబెడతానని, విద్యా వ్యవస్థల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ట్రస్మా జిల్లా నూతన అధ్యక్షులు కొడాలి కిషోర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆచన్ పల్లి లో గల ఇందూర్ బిఈడి కళాశాలలో ప్రైవేటు కళాశాలల, పాఠశాలల యాజమాన్యాల ప్రతినిధులు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ట్రస్మా జిల్లా నూతన అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపడుతున్న ఇందూర్ పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ట్రస్మా జిల్లా నూతన అధ్యక్షులు కొడాలి కిషోర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 36 పాఠశాలల, కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. బడ్జెట్ పాఠశాలల సమస్యలను రాష్ట్ర కమిటీతో కలిసి ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. బోధన్ నుండి మొదటిసారిగా జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టడం సంతోషకరంగా ఉందన్నారు. నాపై నమ్మకంతో భాధ్యతలు అప్పజెప్పిన జిల్లా పాఠశాల కళాశాలల యాజమాన్య బృందానికి, అందుకు సహకరించిన శ్యాంసుందర్ రెడ్డి, దిగంబర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 8న శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వంశీ ఇంటర్నేషనల్ హోటల్లో ట్రస్మా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉంటుందన్నారు. పాఠశాల, కళాశాల ప్రతినిధులు హాజరై ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రైవేటు పాఠశాల, కళాశాలల బోధన్ అధ్యక్షులు ముస్త్యాల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి మంతె సురేష్, గౌరవ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షుడు రాజు, ట్రస్మా జిల్లా ముఖ్య సలహాదారు సిరిగిరి దిగంబర్ రావు, ట్రస్మా జిల్లా కోశాధికారి రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పార్టీ బలపడినప్పుడే ముందుకు వెళ్దాం...

## – రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్

**కబురు న్యూస్ కామారెడ్డి నవంబర్ 6**
క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమైనప్పుడే గ్రామాలలో కార్యకర్తలు నాయకులుగా తయారైనప్పుడే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా తెలుస్తుందని సంస్థ గత ఎన్నికల పర్యవేక్షణ అధికారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు అరుణాకర అధ్యక్షతన సంస్థ గత ఎన్నికల కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ దేశవ్యాప్త సంస్థ గత మార్పులో భాగంగా ఈనెల 15 నుండి బిజెపి పార్టీ బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు, 100 సభ్యత్వాలు జరిగిన బూతులోనే ఎన్నికలు ఉంటాయన్నారు. సభ్యత్వం పూర్తికాని బూట్లలో 100 సభ్యత్వాలు పూర్తి చేయాలని, మండలానికి 100 క్రియాశీల సభ్యత్వాలు తప్పనిసరి అన్నారు.

**జిల్లాలో పార్టీ సభ్యత్వాన్ని మరింత వేగం పెంచాలి... జిల్లా అధ్యక్షురాలు అరుణాతార**

పార్టీ నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి



పార్టీ సభ్యత్వ నమోదును మరింత వేగం పెంచాలని జిల్లా అధ్యక్షురాలు అరుణ తార అన్నారు. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటేనే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మద్దతుతో సర్పంచ్లుగా ఎంపిటిసిలుగా ప్రాధాన్యత లభిస్తుందని, ఇప్పటినుండి క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ పార్టీ నిర్మాణం బిజెపి పార్టీ ఆశయాలను ప్రతి ఒక్కరికి తెలియజేసి సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు.

**క్రియాశీల సభ్యత్వం ఉన్నవారికి పదవులు.... ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి**

గ్రామాలలో కార్యకర్తలుగా ఉన్నవారు నాయకులుగా ఎదగాలంటే తమ గ్రామంలో పార్టీ ప్రభావాన్ని పెంచే విధంగా సభ్యత్వ నమోదును పెంచినట్లయితే పార్టీ బలోపేతం తో పాటు నాయకుడిగా తయారు కావచ్చని



ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. మహిళా కార్యకర్తలు 50 సభ్యత్వాలు చేసిన మహిళలు క్రియాశీల సభ్యత్వం తీసుకోవాలని, రాబోయే కాలంలో పార్టీ పదవులు రావాలంటే క్రియాశీల సభ్యత్వం తప్పనిసరి అనే నిబంధన ఉందని ప్రతి నాయకుడు 100 సభ్యత్వాలు పూర్తి చేసి క్రియాశీల సభ్యత్వం తీసుకొని పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్, నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, చిన్న రాజులు, రంజిత్ మోహన్, మర్రి రాంరెడ్డి, కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవీందర్రావు, నరేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, సంధ్య, నరేందర్, వెంకట్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సహకార సంఘ బలోపేతానికి కృషి చేద్దాం...

## జిల్లా అధ్యక్షులు గాదం సత్యనారాయణ



**కబురు న్యూస్ కామారెడ్డి నవంబర్ 6**
జిల్లాలో మత్స్య సహకార సంఘ అభివృద్ధికి సమన్వయంతో పనిచేసి రాష్ట్రంలోని జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దామని మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు గాదం సత్యనారాయణ అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మత్స్య సహకార సంఘం సర్వసభ్య సమావేశనికి పాలకవర్గ సభ్యులు, మత్స్యకార సంఘ సభ్యులు సమావేశమై ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించే చేప పిల్లలకు బదులుగా నగదు రూపంలో అందజేయాలని, మండల కేంద్రాల్లో ఫిష్ మార్కెట్, మత్స్యకారులకు ద్విచక్ర వాహనాలు అందించి మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాయిలు, డైరెక్టర్లు నర్సింలు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి...








**- మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్..**

**బోధన్,06నవంబర్06..**
విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మోటివేషనల్ స్పీకర్ కెవి ప్రదీప్ పేర్కొన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని శ్రీ విజయసాయి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి మోటివేషనల్ స్పీకర్ కేవీ ప్రదీప్ ముఖ్య అతిధిగా విచ్చేసి తల్లిదండ్రుల పాత్ర విద్యార్థుల పురోగతికి ఏరకంగా సహాయపడాలో ఈ కార్యక్రమంలో వివరించారు. ఏది తప్పు, ఏది ఒప్పు అనేది పిల్లలు తెలుసుకునే వయస్సు కాదని, కావున ప్రతి రోజు వారిని గమనిస్తూ పాజిటివ్ ఆటిట్యూడ్ నెలకొల్పాలని తల్లి తండ్రులకు సూచించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ప్రతిరోజు మీ గురించే ఆలోచిస్తు ఉంటారని.. మీరు నిర్వర్తించే పనులే మిమ్మల్ని ఉన్నత స్థితికి తీసుకెళ్తాయనే భావనతో మిమ్మల్ని మందలించినా అది మీ శ్రేయస్సు కోసమే అనే ఆలోచన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన నెమ్లి అమిత్ రాజ్ అనే 9వ తరగతి విద్యార్థి తబలా క్లాసికల్ ఇనుస్ట్రుమెంట్ విభాగంలో జాతీయ స్థాయిలో ఎంపికైన సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్, ముఖ్యఅతిథి ప్రదీప్, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, మేనేజర్ చక్రవర్తి ల చేతుల మీదుగా మెమెంటో అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. నృత్య ప్రదర్శనలో అవార్డు పొందిన విద్యార్థిని సహస్ర ను అభినందించారు.

# పోలీసు సిబ్బందికి ఆరోగ్యంపై అవగాహన అవసరం






**- అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్)కోటేశ్వర రావు...**

**కబురు న్యూస్,నిజామాబాద్, నవంబర్ 6 :**
పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు విధుల నిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని,ఆరోగ్యం పై అవగాహన ఎంతో ముఖ్యమని అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) కోటేశ్వర రావు అన్నారు. నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సింధూశర్మ ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉచిత మెడికల్ క్యాంప్ ను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెడికవర్ హస్పటల్ నిజామాబాద్ వారి సౌజన్యంతో బుధవారం నిర్వహించారు.ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిధులుగా అదనపు డి.సి.పి (అడ్మిన్) కోటేశ్వర రావు,అదనపు డి.సి.పి(లా అండ్ ఆర్డర్)బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎ.ఆర్) శంకర్ నాయక్ హజరయ్యారు.ఈ సందర్భముగా అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) మాట్లాడుతూ సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రస్తుత పరిస్థితులలో వ్యాధులు ఏంతో వేగంగా విస్తరిస్తున్నాయని తెలిపారు.వ్యాధుల భారీన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని ,మనం తీసుకునే అన్నిరకాల ఆహర పదార్ధలలో కల్తీ చాలా ఉందని తెలిపారు.కొన్ని వ్యాధులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాదునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రత్యేకంగా ఇ.సి.జి,2 డిఈకో,బిపి,కంటి కరీక్ష, రాండమ్ బ్లడ్ షుగర్, సి.బి.పి ( కంప్లీట్ బ్లడ్ పిక్చర్) దంత పరీక్షలు మొదలగు వైద్య పరీక్షల ద్వారా ఈ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి ఇతర వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు.మనకు అందుబాటులో గల ఆరోగ్య భద్రతను సద్వి నియోగం చేసుకోవాలని,ప్రతీ సంవత్సరం ఒక్కసారైన మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించాలని సూచించారు.మందులు వాడేదానికంటే ముందుజాగ్రతలు తీసుకోవడం మంచిదని అన్నారు.ఇలాంటి క్యాంప్ ల ఏర్పాటు చేయడం ఎంతో అభినందని యమని అన్నారు.నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో గల సిబ్బంది,పోలీస్ కార్యలయం సిబ్బంది,పోలీస్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది,హెూమ్ గార్డ్సు,వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.దాదాపు 370 మంది సిబ్బంది పరీక్షలు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.ఈ కార్యాక్రమంలో నిజామాబాద్,బోధన్, స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పిలు,రాజా వెంకట్ రెడ్డి,పి.శ్రీనివాసులు,ఎస్. శ్రీనివాస్ రావ్,రిజర్వు ఇన్స్పెక్టర్స్ తిరుపతి (ఎమ్.టి.ఓ), శ్రీనివాస్(వెల్ఫేర్) పోలీస్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా? సరళ,దేవాగౌడ్ పోలీస్ స్టాఫ్,డాక్టర్లు సందీప్ రావ్ (కార్డియాలజిస్ట్)), ప్రశాంత్ (పల్మనాలజిస్టు,దత్తు రాజు ( జనరల్ మెడిసిన్ ),కౌశిక్ ( జనరల్ సర్జన్),రామకోటేశ్వర రావ్ (ఆర్థోపెడిక్)సుష్మ నాగసూరి ( గైన కలజిస్టు),అజయ్ కుమార్( కిడ్ని ) సాంబశివరావ్ ( డెంటల్) వెంకట్ (పిడియాట్రిక్ ),వెంకటేశ్ ( కంటి వైద్యులు) సిబ్బంది,జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా పాల్గొన్నారు.

# సీతాయిపేట్ లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్




**కబురు న్యూస్,నిజామాబాద్ దర్పల్లి,నవంబర్ 06 :**
దర్పల్లి మండలం సీతాయిపేట్ లో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం పరిశీలించారు. రైతుల నుండి ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఇప్పటివరకు ఎంత పరిమాణంలో సన్నరకం,దొడ్డురకం ధాన్యాన్ని సేకరించారు,ట్రక్ షీట్స్ వచ్చాయా,బిల్ టాగ్ అయ్యిందా,కొత్త గన్నీ బ్యాగులు అందాయా అని ఆరా తీశారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఓపీఎంఎస్ తో పాటు లోకల్ యాప్ లోనూ నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ,రైతుల సౌకర్యార్థం జిల్లా వ్యాప్తంగా 629 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈసారి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం సేకరణకై వేర్వేరుగా కేంద్రాలను అందుబాటులో ఉంచామని వివరించారు. కనీస మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేయనున్నదని,ఈ మేరకు ఓపీఎంఎస్ తో పాటు ఆన్లైన్ లో లోకల్ యాప్ లో వివరాలు నమోదు చేయిస్తున్నామని తెలిపారు.కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేశామని అన్నారు.అన్ని కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని,లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరుగుతోందని తెలిపారు.కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# కులగణన సర్వే పకడ్బందీగా చేపట్టాలి... ఎంపీడీవో బషీరుద్దన్



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 6**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో బశీరుద్దీన్ అన్నారు. బుధవారం మండలంలోని కోయ్యగుట్ట తండాలో కులగణన కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి స్టిక్కర్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రహేల బేగం, సర్వే సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ డిఇఓగా బాధ్యతలు స్వీకరించిన అశోక్



**కబురు న్యూస్,నిజామాబాద్,నవంబర్ 06 :**
నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ భాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ జిల్లా ఇంటిగ్రేటేడ్ కలెక్టర్ కార్యాలయంలో అశోక్ బుదవారం ఉదయం దుర్గా ప్రసాద్ నుంచి భాధ్యతలను తీసుకున్నారు. అసీపాబాద్ నుంచి నిజామాబాద్ డిఇఓగా అశోక్ బదిలిపై రాగా నిజామాబాద్ డిఇఓ దుర్గా ప్రసాద్ ను మాడల్స్ స్కూల్ డిప్యూటి డైరెక్టర్ గా బదిలి చేసిన విషయం తెలిసిందే. నూతనంగా జిల్లా విద్యాశాఖాధికారిగా భాధ్యతలను స్వీకరించిన అశోక్ ను జిల్లా విద్యాశాఖా కార్యాలయం అధికారులు,సిబ్బంది స్వాగతం పలికారు. డిఇఓ అశోక్ గతంలో నిజామాబాద్ డైట్ కళాశాలలో సీనియర్ లెక్చరర్ గా పని చేశారు.

# ఉద్యోగుల శ్రేయస్సే లక్ష్యం



**- టీఎన్జీవోస్ నూతన అధ్యక్షుడు సుమన్**

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,నవంబర్ 06 :**
ఉద్యోగుల శ్రేయస్సే తమ లక్ష్యమని టీఎన్జీవోస్ జిల్లా నూతన అధ్యక్షుడు నాశెట్టి సుమన్ అన్నారు.జిల్లా కేంద్రంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్(టీఎన్జీవోస్) భవన్ లో బుధవారం సుమన్ తోపాటు సహాధ్యక్షుడు పెద్దోళ్ల నాగరాజు బాధ్యతలు చేపట్టారు.యూనియన్ పూర్వ అధ్యక్షుడు,టీజీవో ప్రస్తుత అధ్యక్షుడు అలుక కిషన్ సుమన్ ను అధ్యక్షుడి కుర్చీలో కూర్చబెట్టారు.ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ,తనకు అవకాశం కల్పించిన పెద్దలకు రుణపడి ఉంటానని, వివాదాలకు తావులేకుండా టీఎన్జీవోస్ ను ముందుకు తీసుకెళ్తానని అన్నారు.ఈ సందర్భంగా టీఎన్జీవోస్ రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి, సీనియర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఉషోదయ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన...



**కబురు న్యూస్,బోధన్ నవంబర్06..**
బోధన్ పట్టణంలోని ఉషోదయ జూనియర్ కళాశాలలో పట్టణ పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ విచ్చేసి కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ సురక్షిత.. జాతీయ సురక్షిత అని పేర్కొన్నారు. ఎవరైనా అనుకోకుండా సైబర్ మోసాలకు గుయితే వెంటనే 1903 కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ మోసాలకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సూర్య ప్రకాష్, ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



**కబురు న్యూస్ హైదరాబాద్ నవంబర్ 6**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమానికి అంకురార్పణ చేసిన ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ చిత్రపటానికి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్ ,మెట్టు సాయికుమార్,జరిపాటి జైపాల్, జ్ఞానేశ్వర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణన సర్వేను పక్కాగా చేపట్టాలి.. ఎంపీఓ సత్యనారాయణరెడ్డి



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 6**
బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో బుధవారం సమగ్ర కుటుంబ కులగణన సర్వేను ఎంపీ ఓ సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేను ఎన్యుమారేటర్స్ ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబం యొక్క పూర్తి వివరాలను నమోదు చేయాలని, సర్వేకు వెళ్లిన అధికారులకు ప్రజలు సహకరించి సర్వేను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, ఎన్యుమారేటర్స్, సలీం, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల సౌకర్యార్థం కుర్చీలను అందజేసిన ఉపాధ్యాయురాలు



**కబురు న్యూస్ పిట్లం నవంబర్ 6**
పిట్లం మండలంలోని అన్నారం గ్రామ మండల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన కుమ్మరి లావణ్య బుధవారం విద్యార్థుల సౌకర్యార్థం కుర్చీలను అందజేసి తన ఔదార్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేదిప్యమానంగా కొనసాగుతున్న

# కోటి దీపోత్సవం

- ఆకట్టుకున్న కళా జాగృతి ఫౌండేషన్ కళాకారుల నృత్యాలు...
- ఫౌండేషన్ చైర్మన్ పద్మా వెంకటేశ్ ను ఘనంగా సత్కరించిన దైవజ్ఞ శర్మ...

**కబురు న్యూస్,గాజుల రామారం,నవంబర్ 06 :**
గాజులరామారంలో గత నాలుగు రోజులుగా భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న కోటి దీపోత్సవ కార్యక్రమాలు.గాజులరామారంలో ఇంత గొప్పగా వేలాదిమంది భక్తుల నడుమ హరిహర నామ స్మరణ చేస్తూ దీపాలను వెలిగిస్తుంటే సభా ప్రాంగణమంతా మరో కైలాసాన్ని పరితపిస్తుందని సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు.నకిలేశ్వరి దేవి సిద్ధిపీఠం





ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహిస్తున్న ఫౌండర్ చైర్మన్ నందుస్వామి,అఖిలేశ్వర్ స్వామి, శివారెడ్డి లను పేరుపేరునా కొనియాడారు,ఈ సందర్భంగా అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కవి గాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ,కోటి దీపోత్సవంలో భాగంగా రోజు నిర్వహిస్తున్న సంస్కృతి కార్యక్రమాలు కనులవిందుగా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయని నాలుగవ రోజు కళా జాగృతి ఫౌండేషన్ వారు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు మంత్రముగ్ధుల్ని చేశాయని, ఆ చిన్నారులను వెనుక నుండి ప్రోత్సహిస్తున్న చైర్మన్ పద్మా వెంకటేష్ గార్లను మరియు కళాకారులను కొనియాడారు.తరువాత చిన్నారులకు శాలువా మరియు జ్ఞాపికలు ఇచ్చి సత్కరించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ద్వారకా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సేకరించిన కొంత మొత్తాన్ని నకిలేశ్వరి సిద్దిపీఠం వారికి అందించారు.

## థేమ్స్ రివర్ ఫ్రంట్ ను సందర్శించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు





**కబురు న్యూస్ జుక్కల్ నవంబర్ 6**
రాష్ట్ర ప్రభుత్వం లండన్ లోని థేమ్స్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ తరహాలో మూసీ నదిని పునర్జీవ ప్రాజెక్టు చేపడుతున్న సందర్భంగా బుధవారం లండన్ పర్యటనలో ఉన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు రివర్స్ ఫ్రంట్ ప్రాజెక్టును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రివర్స్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరును ఆయన స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు తరహాలోనే మూసీ నదిని ప్రత్యేక శ్రద్ధతో ప్రణాళికను ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి అంశాలను ఆయన సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నరు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పైప్ లైన్ సర్వే పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**కబురు న్యూస్ బాన్సువాడ నవంబర్ 6**
బాన్సువాడ మున్సిపాలిటీలో అమృత్ 2.0 పథకంలో భాగంగా పట్టణంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు నిరంతరం అందించేందుకు ఫిల్టర్ బెడ్ నుండి చేపడుతున్న పైపు లైన్ సర్వే పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది శర్వానంద్, చైతన్య, నాగరాజు, ఏఈ శ్రీకాంత్, నాయకులు నార్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ రూపకల్పనపై సమావేశమైన అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**కబురు న్యూస్,హైదారాబాద్,నవంబర్ 06 :**
జర్నలిస్టులకు ఇచ్చే అక్రిడేషన్ నియమ నిబంధన రూపకల్పనకై బుధవారం రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సీనియర్ పాత్రికేయుల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అక్రిడేషన్ రూపకల్పన పై సీనియర్



పాత్రికేయుల సలహాలు సూచనలు తీసుకొని అందరికీ ఆమోదయోగ్యమైన నియమ నిబంధనలు పెట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ హరీష్, సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్,అమీర్ అలీ ఖాన్,రవి కాంత్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టులు హరి,ఇంచార్జ్ డైరెక్టర్ జగన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కపిలదార మన్మథస్వామి మహా పాదయాత్ర ప్రారంభం

**కబురు న్యూస్,బోధన్ రూరల్,నవంబర్ 06 :**



బోధన్ మండలంలోని చిన్నమావంది గ్రామం నుండి శ్రీ కపిలధార మన్మధ స్వామి మహాపాదయాత్రను మల్లికార్జున స్వామి ప్రారంభించారు.మహా పాదయాత్ర చిన్న మావంది నుండి పెద్దమావంది,బండారుపల్లి మీదుగా అమీన్పూర్ కు బుధవారం చేరుకుంది. పెద్దమావంది గంగారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్వామి, రాచప్ప, నాగనాథ్ పటేల్, శ్రీరామ్,ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణన సర్వే పకడ్బందీగా చేపట్టాలి... జిల్లా కలెక్టర్




**కబురు న్యూస్ కామారెడ్డి నవంబర్ 6**
సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్



కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 8 వ తేది వరకు మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేయడం జరుగుతున్నదని, ఎన్యూమ రెటర్స్ తమకు కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాక్ లో పర్యటించి గృహాలను సందర్శించి కుటుంబాల జాబితా రాసి ప్రతీ గృహంపై స్టిక్కర్స్ అంటించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎన్యుమారేషన్ కోసం 2366 మందిని ఏన్యుమరేటర్ గా నియమించామని, 237 మందిని సూపర్వైజర్ లుగా నియమించామన్నారు. జిల్లా మొత్తంలో 2,90,462 కుటుంబాలు ఉన్నట్లు, ప్రతీ ఎన్యుమరేటర్ గ్రామీణ ప్రాంతంలో 150, పట్టణ ప్రాంతంలో 125 కుటుంబాలను కేటాయించడం జరిగిందన్నారు.గ్రామీణ ప్రాంతంలో 2023, పట్టణంలో 350 ఎన్యూమరేషన్ బ్లాకులుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్యుమా రెటర్లకు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చామన్నారు.మండల స్థాయిలో సర్వే మానిటరింగ్ కోసం మండల ప్రత్యేక అధికారులను నోడల్ అధికారులుగా, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించామని,సర్వే లో భాగంగా రెండవ దశలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని, ఎన్యూమరెటర్లు 8 పేజీలు కలిగిన 56 ప్రధాన ప్రశ్నలు, 19 ఉప ప్రశ్నలు కలిగిన మొత్తం 75 ప్రశ్నలు కలిగిన వివరాలు ఆయా కుటుంబాల నుండి వివరాలు సేకరిస్తారన్నారు. సమగ్ర కుల గణన సర్వే విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ రాజారాం, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బొమ్మన్ దేవ్ పల్లిలో మద్యం అమ్మకాలను నిషేధించిన గ్రామస్తులు



**కబురు న్యూస్ నసురుల్లాబాద్ నవంబర్ 6**
నసురూల్లాబాద్ మండలంలో బొమ్మన్ దేవ్ పల్లి గ్రామంలో గ్రామస్తులు మద్యం వల్ల జరిగే అనర్థాల వల్ల పేద మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి గ్రామస్తులందరూ ఐకమత్యంతో బుధవారం గ్రామంలో మద్యం అమ్మకాలపై నిషేధం విధిస్తూ, మద్యం అమ్మకాలు జరిపితే వారికి లక్ష రూపాయల జరిమానా విధించనున్నట్లు తీర్మానించారు. మద్యం అమ్మకాలపై నిర్ణయాన్ని నేటి నుండే అమల్లోకి వస్తుందని, మద్యం అమ్మిన వ్యక్తిని పట్టించిన వారికి 20 వేల రూపాయలు అందిస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో పడి ఇద్దరు మృతి



**కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్.**
మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ సమీపంలో గల రాయరావు చెరువు కాలువలో ద్విచక్ర వాహనం పైన వెళుతున్న రాములు 35, నర్సింలు 30 ప్రమాద వశాత్తు ఇద్దరు పడి మృతి. ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగినట్లుగా సిఐ జాన్ రెడ్డి, ఎస్సి లింగం తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు. శవ పరీక్ష నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని బోరున విలపించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి..

**కబురు న్యూస్, వీణవంక, నవంబర్ 6.**



వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తాండ్ర లక్ష్మణ్ కుమారుడైన తాండ్ర శ్రీహాస్ మంగళవారం కరీంనగర్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, వారి భౌతికా యాన్ని సందర్శించి పూలమాలవేసి, నివాళులర్పించిన టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి మృతికి గల కారణాలు మృతుని తండ్రి లక్ష్మన్ అడిగి తెలుసుకున్నారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, అలె మధుసూదన్, జునుతుల మధుకర్ రెడ్డి కంకణాల జగదీష్ రెడ్డి, గడ్డం కుమార్, నారాయణ దాస్ కార్తీక్, సోహెల్, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సెల్ఫోన్ వదిలి,

**- పుస్తకాన్ని పట్టి, ప్రపంచాన్ని జయించండి.**

**భవిష్యత్తుకు బంగారు బాటలేయండి..**

**కబురు న్యూస్, హుజురాబాద్ /వీణవంక,నవంబర్ 6.**





విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి పాటు పడాలని విద్యావేత్త, చమక్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు,వరంగల్ వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్,డాక్టర్ మహ్మద్ ఆజమ్ తెలిపారు. సోమవారం నాడు స్థానిక హుజూరాబాద్ రంగపూర్ గ్రామంలో హిల్ టాప్ ఎడ్యుకేషన్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన ఆయన మాట్లాడుతూ..విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, అతిగా సెల్ వాడవద్దు అని,చెడు స్నేహానికి దూరంగా ఉండాలి అని, క్రమశిక్షణపెంపొందించుకోవాలని, ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానిని సాధించే దిశగా ప్రతినిత్యం కృషి చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పేదరికం చదువుకో అడ్డు కాదని ఉన్న అవకాశాలువినియోగించుకొని అందనంత ఎత్తుకు ఎదిగేందుకు ప్రయత్నం చేస్తుండాలన్నారు. హిల్ టాప్ సంస్థ డైరెక్టర్ తౌటం సునీల్ మాట్లాడుతూ..నిజాయితీ, పట్టుదలతో చేసే ఏ పని అయినా ఉత్తమ ఫలితం ఇస్తుందని ఎన్ని అవరాధోలు ఎదురైనా విజయం కోసం ప్రయత్నం చేస్తున్నాడమే విద్యార్థులకు గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొని మంచి విషయాలు తెలిపిన ఆజమ్ కి ధన్యవాదాలు తెలిపారు

## పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి పాటించాలి..

**- రాజాపూర్ లో వైద్య బృందం క్షేత్రస్థాయి పర్యటన...**
**- వైద్య అధికారి శ్రావణ్ కుమార్....**

**కబురు న్యూస్, శంకరపట్నం నవంబర్ 6**



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించే ఆరోగ్యంగా ఉండాలని మండల వైద్య అధికారి గొట్టే శ్రావణ్ కుమార్ మండల ప్రజలకు సూచించారు. బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని రాజాపూర్ గ్రామంలో మండల వైద్య బృందం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్య అధికారి గొట్టే శ్రావణ్ కుమార్ మాట్లాడారు. నీతి నిలువ ఉంటే ఆరోగ్యాలకు ఎంతో హానికరమని, నీటి నిల్వ ఉండడంతో క్రిమి కీటకాలు నీటిలో వృద్ధి చెంది. ప్రజలకు హాని కలిగిస్తాయని, నీటి నిల్వ ఉండడంతో దోమలు ఎక్కువగా వృద్ధి చెంది. డెంగ్యూ, మలేరియా తో పాటు ఇతర అనారోగ్యాలకు దారితీస్తుందని, మండల ప్రజలు ఇంటి నివాస గృహములతో పాటు, నివసించే కాలనీలను పరిశు భ్రంగా ఉంచుకొని, పచ్చదనం పారిశుద్ధ్యం నివారణ తప్పకుండా పాటించి ఆరోగ్యవంతమైన జీవితాలను పొందాలని కోరారు. రాజాపూర్ గ్రామంలో ఓ వ్యక్తికి డెంగ్యూ సోకడంతో , అనారోగ్యానికి గురైన వ్యక్తికి, వైద్య, అందించి ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి, పరిశుభ్రత కోసం ఇంటి పరిసరాల్లో, క్లోరినేషన్ చేయించినట్లు వైద్యాధికారి శ్రావణ్ కుమార్ తెలిపారు. జిల్లా మలేరియా బృందం సభ్యులు అంజయ్య, వెంకటేష్, మండల వైద్యశాల సూపర్వైజర్లు సాజిద్, అనిల్, ఏఎన్ఎం స్వర్ణ ఆశ కార్యకర్తలు అరుణ , భాగ్యలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నం లో కుల గణన, ఇంటింటి సర్వే ప్రారంభం..

**కబురు న్యూస్,శంకరపట్నం నవంబర్ 6**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించ తలపెట్టిన కుల గణన ఇంటింటి సర్వే బుధవారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వే అధికారులు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి కుల గణనతో పాటు, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇంటింటి సర్వే నిర్వహించి కుటుంబ స్థితిగతులను ఆస్తి వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు.

# ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డులకు నామినేషన్ల ఆహ్వానం

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...**

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,నవంబర్ 06 :**



ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటు హక్కు వినియోగించుకోవడం పై 2024 సంవత్సరంలో ఓటర్లకు అవగాహన పెంపొందించి చైతన్య పరచడానికి కృషి చేసిన ఉత్తమ ప్రచారానికి సంబంధించి, భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. మీడియా హౌస్ ల నుండి 2024 సం.నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్స్ ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఈ అవార్డులు నాలుగు విభాగాల్లో ఉన్నాయని,ప్రింట్ మీడియా,టెలివిజన్,రేడియో,ఆన్లైన్ సోషల్ మీడియాకు ఒక్కొక్కటి చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఓటరు హక్కులపై అవగాహన పెంపొందించడం,ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయడం వంటి అంశాల్లో ప్రాముఖ్యతను చూపిన మీడియా సంస్థలను గుర్తించడం ఈ అవార్డుల ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ అవార్డులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా,2025 జనవరి 25వ తేదీన అందజేయడం జరుగుతుందని తెలిపారు.ప్రచార నాణ్యత,ఖచ్చితత్వం,ప్రజా పరిజ్ఞానం,ఓటర్లకు సరైన సమాచారాన్ని అందించడం,ప్రత్యేక కథనాలు,చర్చలు వంటి అంశాల ఆధారంగా ఈ అవార్డులను నిర్ణయిస్తారని,ప్రతి విభాగంలో పాల్గొనే సంస్థలు తమ ప్రచారం యొక్క సారాంశం,ప్రచురణ లేదా ప్రసారం యొక్క వార్త ఇతర సంబంధిత ప్రచార కార్యకలాపాలతో సహా నిజ ప్రతులను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.డిసెంబర్ 10వ తేదీ (10.12.2024) లోగా తమ సిఫార్సును రాజేష్ కుమార్ సింగ్, అండర్ సెక్రటరీ (కమ్యూనికేషన్),ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వచన్ సదన్,అశోక రోడ్,న్యూ ఢిల్లీ 110001 చిరునామాకు పంపాలని సూచించారు. ఈ-మెయిల్ ద్వారా media-division@eci.gov.in కు పంపవచ్చని,హిందీ లేదా ఇంగ్లీష్ కాకుండా ఇతర భాషలలో ఉన్నట్లైతే ఆంగ్ల అనువాదాన్ని కూడా జతపరచాలని కలెక్టర్ తెలిపారు.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసిఐ) ప్రకటించిన 2024 ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు గాను క్రింది చూపిన నిబంధనలు,షరతులు వర్తిస్తాయని అన్నారు.ప్రింట్ మీడియా,టెలివిజన్,రేడియో,ఆన్లైన్/సోషల్ మీడియా విభాగాల్లో అవార్డులు అందిస్తారని,ప్రతి విభాగంలో ఉన్నత ప్రమాణాలు,ప్రసార సమయం,సామర్థ్యం,ప్రజలపై చూపిన ప్రభావం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు. ప్రింట్ మీడియా ప్రచురించిన వ్యాసాల సంఖ్య, ఆర్టికల్స్ ప్రచురించిన ప్రింట్ ఏరియా స్క్వేర్ సెంటీమీటర్లు,మరియు పాఠకులలో అవగాహన కల్పించేందుకు చేసిన కార్యక్రమాల సమాచారాన్ని పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ఫుల్ సైజ్ ఫోటో కాపీ/ న్యూస్ పేపర్ ప్రింట్ కాపీ/ఆర్టికల్స్ సమర్పించాలని తెలిపారు.టెలివిజన్, రేడియో ఎంట్రిలకు ప్రసారమైన కార్యక్రమం యొక్క వ్యవధి, ఫ్రీక్వెన్సీ, మొత్తం ప్రసార సమయం వివరాలను సిడి,డివిడి, లేదా పెన్ డ్రైవ్ ద్వారా సమర్పించాలని తెలిపారు. ఆన్లైన్/సోషల్ మీడియా పోస్ట్లు, బ్లాగ్లు, ట్వీట్లు, లేదా ఇతర సోషల్ మీడియా ప్రచారాల సమీక్షను, మరియు వాటి ప్రభావం వివరాలతో పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ ఆన్లైన్ యాక్టివిటీ వివరాలు సమర్పించాలని సూచించారు.2024 సంవత్సరం లోనే ప్రసారం,ప్రచురణ లేదా ఆన్లైన్లో పోస్ట్ చేయబడాలని, ఇతర భాషలలో సమర్పించినట్లైతే ఆంగ్ల అనువాదం తప్పనిసరి అని తెలిపారు.ప్రతి ఎంట్రీ కి సంస్థ పేరు,చిరునామా,టెలిఫోన్,ఫ్యాక్స్ నంబర్లు,ఈ-మెయిల్,తదితర పూర్తి వివరాలతో 10 డిసెంబర్ 2024 లోగా పంపాలని పేర్కొన్నారు.ప్రతి ఎంట్రీని ప్రచారం నాణ్యత,సరికొత్త ప్రచార పద్ధతులు,ప్రజలపై సాధించిన ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఆమోదిస్తారని కలెక్టర్ తెలిపారు.

# కులగణన సంప్రదింపుల సమావేశం గ్రాండ్ సక్సెస్



**- కులగణన సమావేశంలో పాల్గొన్న ప్రముఖ విద్యావేత్తలు,మేధావులు,కుల సంఘాల ప్రతినిధులు..**
**- సమావేశంలో మాట్లాడిన ప్రొఫెసర్లు,మేధావులు...**
**- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం..**



**కబురు న్యూస్,హైదరాబాద్,నవంబర్ 06 :**
కులగణన పై బోయినిపల్లి లోని గాంధీయన్ కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సంప్రదింపుల సమావేశంలో ప్రముఖ విద్యావేత్తలు,ప్రొఫెసర్లు,మేధావులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లతో పాటు మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,కాంగ్రెస్ నాయకులు,కుల సంఘాలు,విద్యావేత్తలు,మేధావులు



పెద్ద ఎత్తున పాల్గొన్నారు.తెలంగాణా మోడల్ గా దేశ వ్యాప్తంగా కులగణన చెవదుతామని రాహుల్ గాంధీ ప్రకటించారు.కుల ఘనన కార్యక్రమం ఒక లోతైన అంశంగా కుల వివక్ష ఎంత తీవ్రమైనసమస్యనో ఆయన వివరించారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న కుల వివక్ష రుగ్మతలు రూపుమాపేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటామని అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షులు అయ్యాక మొదటి అగ్రనేత రాహుల్ గాంధీ సమావేశం ఇంత పెద్ద ఎత్తున విజయవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం ఏర్పడింది.

# ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి







**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...**

**కబురు న్యూస్,నిజామాబాద్,నవంబర్ 06 :**
ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి,కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కోరారు.సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు.దర్పల్లి మండలం సీతాయిపేట్ లో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి,వాటిపై నమోదు చేసిన ఇంటి నెంబరు,ఎన్యూమరేషన్ బ్లాక్,క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి సర్వే కోసం ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా మొత్తం 3245 ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలు,గ్రామ పంచాయతీలలోని రికార్డుల ఆధారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను గుర్తించామన్నారు.ఒక్కో బ్లాక్ కు ఒకరు చొప్పున ఎన్యూమరేటర్లను నియమించామని,ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే నిర్వహించాల్సిన తీరుపై వారికి శిక్షణ తరగతుల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించామని కలెక్టర్ తెలిపారు.ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8,తేదీలలో మూడు రోజుల పాటు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుందని,ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు.సర్వే బృందానికి నిర్ణీత సమాచారాన్ని అందజేస్తూ,జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు.

## కాటమయ్య కిట్లతో గీత కార్మికులకు భరోసా.

- శిక్షణతో పాటు ఉచితంగా కాటమయ్యకిట్ల పంపిణీ.
- కాంగ్రెస్ హయాంలో కులవృత్తులకు పెద్దపీట.

**కబురు న్యూస్, నవంబర్6**
కుల వృత్తులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లు అన్నారు.బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా వెనుక బడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గీత కార్మికులకు కాటమయ్య కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి, జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ పరిధిలో 60 కాటమయ్య కిట్లను లబ్ది దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి టీఎస్ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంప్రదాయ గీతా కార్మికులు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని అలాంటిది ఇంకా ముందు జరగకుండా ఉండడం కోసం ప్రభుత్వం వెనుక బడిన తరగతుల శాఖ తరపున గీత కార్మికులకు శిక్షణ అందించడంతోపాటు ఉచితంగా కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ కాటమయ్య కిట్లు గీత కార్మికులకు ఆత్మస్థైర్యం ఇస్తాయన్నారు. ప్రమాదాల బారిన పడకుండా కాపాడుతాయి అన్నారు. బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగడం కోసం తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.

# గుడుంబా రవాణాదారుల అరెస్టు....

• సిఐ ఆర్ సంతోష్.....

**కబురు న్యూస్, హనుమకొండ జిల్లా ఆత్మకూరు నవంబర్ 6**



ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామ శివారులో అక్రమంగా గుడుంబా రవాణా చేస్తూన్న ఇద్దరు వ్యక్తులను అదుపులకు తీసుకొని వారి వద్ద నుండి 56 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్న సంఘటన బుధవారం మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. సీఐ ఆర్ సంతోష్ కథనం ప్రకారం నల్లవెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన మేడు రాజేందర్, అదే మండలం నందిగామ గ్రామానికి చెందిన ఇస్లావత్ రాజేందర్, లు హీరో హెూండా వాహనంపై 56 లీటర్ల గుడుంబాను అక్రమంగా తరలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని గుడుంబా ను స్వాధీనం చేసుకున్నట్లుతెలిపారు. నిందితులిద్దరు పై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు ఆయన తెలిపారు.

# ఉద్యోగంపై ఆందోళన గెస్ట్ ఫ్యాకల్టీకి బ్రెయిన్ స్ట్రోక్ యువతి పరిస్థితి విషమం

**కబురు న్యూస్, కామారెడ్డి జిల్లా: ఎల్లారెడ్డి06.**



ఉద్యోగం పోతుందనేమో మానసిక ఆందోళనతో బాధపడిన అధ్యాపకురాలు రాధా బ్రెయిన్ స్ట్రోక్ గురై సంఘటన కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి లో చోటుచేసుకుంది స్థానికుల కథనం ప్రకారం కామారెడ్డి జిల్లాలో ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిస్టరీ సివిక్స్ పోస్టుల్లో గెస్ట్ ఫ్యాకల్టీగా రాధా గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకులు పలువురు గదా కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా జూనియర్ లెక్చరర్ల ప్రక్రియ చేపట్టడంతో తమ ఉద్యోగం ఉంటుందో పోతుందో అని తీవ్రమైన మానసిక ఆందోళనకు గురై రాద కు వచ్చింది. దీంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్లోని యశోద ఆసుపత్రికి తరలించారు ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు ఉద్యోగం చేస్తే తప్ప పూట గడవని వారి కుటుంబం సభ్యులు ఈ విషాదకరమైన ఒక్కసారిగా కుప్పకూలిపోయారు తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు వారి యొక్క సమస్యలు తీర్చాలని ఉద్యోగ సంఘాల డిమాండ్ చేశారు రేవంత్ అన్న గెస్ట్ లెక్చరర్ కు ఈ దుస్థితి రావొద్దు అందరికీ మేలు చేస్తున్నారు మా ఉద్యోగ భద్రత కల్పించండి రాధా గత 15లుగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నాము గెస్ట్ లెక్చరర్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నాము డైనమిక్ హిస్టరీ సివిక్స్ లెక్చరర్ రాధా మేడంగారు త్వరలో కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాము అంటూ అధ్యాపకులు తెలియజేశారు విలేకరుల ద్వారా కూడా ఈ సమావేశం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్తామని వారికి తెలియజేశాం

# అంగరంగ వైభవంగా అలంకరణ ఉత్సవం



పేదల తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీ కురుమూర్తి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం అలంకరణ ఉత్సవాన్ని నిర్వహించారు. ముక్కెర వంశపు రాజులు చేయించిన ఆభరణాలతో అలంకరిస్తారు. ఆభరణాలను ఆత్మకూర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాకర్ నుండి తీసి పూజ చేసి తీసుకు వస్తారు. చేనేత కార్మికులు భక్తితో వారు తయారు చేసిన వస్త్రాలను స్వామివారికి సమర్పించారు. తదనంతరం అమ్మాపూర్ గ్రామంలోని సంస్థానాదిశలు శ్రీరాం భూపాల్ నివాసంలో పూజలు చేసి, కాంచన గుహకు తరలించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, వివిధ రాజకీయ పదాధికారులు, ముఖ్య కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన తోనే బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి.

**కబురు న్యూస్, సెప్టెంబర్6.**

• దామోదర్ రాజనర్సింహ,లి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.లి
• స్వాతంత్రం వచ్చాక దేశంలోనే మొదటిసారి కుల గణన.
• కొండా సురేఖ, రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి.
• భారత్ జోడు యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కుల గణన.
• తెలంగాణ దేశానికి ఆదర్శంగా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి
• సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన మంత్రులు.





సమగ్ర కుటుంబ సర్వేతో బడుగు బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయపరంగా అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అటవీ ,పర్యావరణ ,దేవాలయ శాఖ మంత్రి కొండా సురేఖ లు అన్నారు. బుధవారం ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే సంగారెడ్డి పట్టణం విద్యానగర్ కాలనీలో ని వార్డు నెంబర్ 31 లో మంత్రి కొండా సురేఖతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. పటాన్చెరువు మండలం చిట్కుల్ గ్రామంలో మంత్రి కొండా సురేఖ, ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. స్వాతంత్రం వచ్చాక దేశంలోనే మొట్టమొదటిసారి తెలంగాణ ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ , కుల గణన కార్యక్రమం చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. స్వతంత్రం రాకముందు బ్రిటిష్ ప్రభుత్వం దేశంలో 1831లో కులగణన కార్యక్రమం నిర్వహించిందన్నారు. స్వతంత్రం వచ్చాక ఈ ప్రభుత్వం కొలగలనని చేపట్టలేదు అన్నారు. భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు , గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమం చేపట్టిందన్నారు. నెల రోజుల లోపే ఈ సర్వే పూర్తికానున్నట్లు తెలిపారు . 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రము ఆదర్శంగా నిలవాలని అన్నారు . 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ను నియమించి కుల గణన కార్యక్రమం చేపట్టినట్లు సంగారెడ్డి జిల్లాలో సుమారు నాలుగు లక్షల పైచిలుకు కుటుంబాలు కు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో 55 అంశాలకు సంబంధించి 75 ప్రశ్నల ను వివిధ కోట రూపంలో ఎన్యుమరేటర్లు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా కులగనలతో పాటు ఆయా కుటుంబాల సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో పరిస్థితులు రాష్ట్రంలో కులాలవారీగా జనాభా వారి ఆర్థిక రాజకీయ పరిస్థితులు తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు ఈ సర్వేలో కులంతో పాటు ఉపకులం కూడా నమోదు చేయనున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కుల గణన జరగకపోవడంతో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా రాజకీయపరంగా సామాజికపరంగా నష్టపోతున్నారని అన్నారు. కుల గణన చేసి జనాభా ప్రాతిపదికన ఆర్థిక సామాజిక పరిస్థితుల ఆధారంగా అట్టడుగు వర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎన్నో రోజులుగా ప్రజలు కుల సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సుమారు 55 అంశాలకు సంబంధించి సర్వే జరుపనున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో కులాలవారీగా ,మతాలవారీగా ,కుటుంబాల ఆర్థిక, రాజకీయ, సామాజిక ,స్థితిగతులను ప్రభుత్వం తెలుసుకొని వారి అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమాచారమంతా గోపంగా ఉంటుందన్నారు .సామాజిక లెక్క సరిగా ఉంటే ,మన హక్కులను మనమే పొందవచ్చని తెలిపారు . సెర్వే ద్వారా అన్నిసామజిక వర్గాలకు సమన్యాయం అందుతుందన్నారు .ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ ,మాధురి , సంబంధిత జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో జనరల్ ఫిజిషియన్ సేవలు



**కబురు న్యూస్, మోస్రా నవంబర్ 06 :**

మోస్రా మండలం మరియు చుట్టు పక్క గ్రామాల ప్రజలకు అందుబాటులోకి వీలుగా తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నట్లు డాక్టర్ అనూష రెడ్డి పేర్కొన్నారు మోస్రా మండల కేంద్రంలో బుధవారం ఆదిత్య హాస్పిటల్ ప్రారంభ వేడుకల్లో భాగంగా ప్రముఖ చర్మ వైద్య నిపుణులు విద్యాసాగర్ రావు మరియు న్యూరో సర్జన్ మేఘ రాజ్ ఆసుపత్రిని ప్రారంభించారు నిజామాబాదు ఇతర ప్రాంతాలకు చిన్న చిన్న వైద్య సేవలకు వెళ్లే అవసరం లేకుండా మోస్రలోనే అతి తక్కువ ఖర్చుతో గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మోస్రా చందూర్ మండలాల నాయకులు తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో అధికారులకు ప్రజలు సహకరించాలి

• రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల

**కబురు న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లానవంబరు 6**



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలు సర్వే అధికారులకు సహకరించాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలో బుధవారం సర్వే మొదటి రోజుకార్యక్రమాన్ని కొత్వాలప్రారంభించారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రజలు సర్వే అధికారులకు లివిద్య, ఉద్యోగ, ఉపాధి, భూమి, రేజర్వేషన్లు, రాజకీయాలు, వలసలకు సంభందించిన వివరాలను ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యూమరేటర్లకు వివరించాలన్నారు. ఈ నెల లి9 వ తేదీ నుండి జరగనున్న సర్వేలో రుణాలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు, పశు సంపద, స్థిరాస్తి, రేషన్ కార్డు, నివాసగృహం, త్రాగు నీరు, తదితర వివరాలను సర్వే అధికారులకు చెప్పాలని అన్నారు. సర్వే ప్రశ్నావళిలో 75 అంశాలుంటాయని కొత్వాలఅన్నారు. అధికారులు, కుటుంబ యజమాని, ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే సర్వే విజయవంతమవుతుందనీ కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీ ఓ నారాయణ, జగన్నాధపురం పంచాయతీ కార్యదర్శి సాయిరాం, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య, మాలోత్ నందనాయక్, బాదర్ల జోషి, బాలినేని నాగేశ్వరరావు, కామచారి, బానోత్ బాలాజీ, దారా చిరంజీవి, ఎస్.కె చాంద్ పాషా, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, దానయ్య, నరేష్, జాటోత్ లక్ష్మి, ధర్మసోత్ సేవ్యా, ధర్మసోత్ రాములు, రామిరెడ్డి, వీసం కృష్ణ, గోపయ్య, చందు, పురుషోత్తమ్, గండం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్


**కబురు న్యూస్, జగిత్యాల నవంబర్ 06**




జగిత్యాల పట్టణ 44వ వార్డు లో 10 లక్షలతో సీసీ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి అనంతరం నిత్య జనగణమన కార్యక్రమం లో భాగంగా జాతీయ గీతాలాపన చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ చిరంజీవి, చరన్,వంజారి సంఘం అధ్యక్షులు అంజనేయులు,నాయకులు దాసు,రాము,శంకర్,గోపి,రాములు,కౌన్సిలర్ లు, నాయకులు,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో పడి వ్యక్తి మృతి

**కబురు న్యూస్, భిక్నూర్ నవంబర్06:**



మండల కేంద్రంలోని చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన భిక్నూర్ లో చోటు చేసుకుంది పెద్ద మల్లారెడ్డి కి చెందిన కొట్టాల సిద్ధ రాములు (66) ఈనెల 4న చేపల వేటకు వెళ్ళాడు తిరిగి రాకపోవడంతో జాలర్లు గాలింపు చేపట్టిన ప్రయోజనం లేకుండా పోయింది కాగా బుధవారం చెరువులో మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై సాయికుమార్ తెలియజేశారు మృతుడి భార్య బాలమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలియజేశారు



# సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

**కబురు న్యూస్, భిక్నూర్ నవంబర్ 06:**

మండల కేంద్రంలోని ఇంటింటా సర్వే ప్రారంభమైనట్లు ఎన్యుమరేటర్స్ యాదమ్మ తెలియజేశారు బుధవారం ఇంటిండా సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా యాదమ్మ మాట్లాడుతూ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని అలాగే కుటుంబ సభ్యులు వివరాలు నమోదుకు సరైన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది అధికారులు ప్రజలు పాల్గొన్నారు



# బుల్లెట్ లాంటి రీటా

కబురు సినిమా నవంబర్ 6..
డాన్ కాదు... పోలీస్ కాదు... కానీ చేతిలో మాత్రం రివాల్వర్. బుల్లెట్‌లాంటి ఆ అమ్మాయి పేరు రీటా. మరి ఆమె ఎవరు? గన్ ఎందుకు చేతపట్టిందనేది తెలియాలంటే 'రివాల్వర్ రీటా' చూడాల్సిందే. కీర్తి సురేశ్ ప్రధాన పాత్రధారిగా జేకే చంద్రు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సుధన్ సుందరం, జగదీశ్ పళనిస్వామి నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని హాస్య మూవీస్ పతాకంపై రాజేశ్ దండా తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. ఆన్ ది వే... అంటూ రీటా పాత్రలో ఊరించింది కీర్తిసురేశ్. యాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతో కూడిన కథతో ఈ చిత్రం రూపొందుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా చిత్రాన్ని విడుదల చేస్తామని రాజేశ్ దండా ఓ ప్రకటనలో తెలిపారు. రాధికా శరత్‌కుమార్, రెడిన్ కింగ్‌స్లే తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: సీన్ రోల్డాన్.

# అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

కబురు సినిమా నవంబర్ 6..



అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. అతడిపై నంద్యాలలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. ఏపీ అసెంబ్లీ ఎలక్షన్స్(2024) సమయంలో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసును కొట్టేయాలంటూ అర్జున్, మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గత నెల 25న విచారణకు రాగా.. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ఎఫ్ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. అంతేగాకుండా ఈ కేసుకు సంబంధించి నవంబరు 6న తుది తీర్పు ఇవ్వనున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. దీంతో నేడు ఈ కేసు విచారణకు రాగా.. అతడిపై ఉన్న కేసును కొట్టివేసింది. అసలు ఏం జరిగిందంటే.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల వేళ నంద్యాల శాసనసభ వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ఇంటికి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆయన్ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అయితే ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా నంద్యాలలో అల్లు అర్జున్, శిల్పా రవి ర్యాలీ నిర్వహించారంటూ పోలీసులకు రిటర్నింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. ఆర్వో ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అల్లు అర్జున్, శిల్పా రవిలపై కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్ 188 కింద ఈ కేసు నమోదు చేశారు. క్రైమ్ నంబర్ 71/2024గా కేసు రిజిస్టర్ చేసినట్టు సమాచారం.

## కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సాయి దుర్గతేజ్




కబురు సినిమా నవంబర్ 6..
కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని టాలీవుడ్ స్టార్ నటుడు సాయి దుర్గ తేజ్ దర్శించుకున్నారు. అలిపిరి నడక మార్గం గుండా తిరుమల చేరుకున్న సాయి దుర్గ తేజ్.. బుధవారం ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి.. పట్టువస్త్రంతో సత్కరించారు. మరోవైపు అల్లు అర్జున్ సతీమణి స్నేహ రెడ్డి కూడా ఇవాళ తిరుమలేశుడిని దర్శించుకున్నారు. కాగా, సాయి దుర్గ తేజ్ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం 18. రోహిత్ కేపీ దర్శకత్వం (డెబ్యూ) వహిస్తున్న ఈ మూవీలో ఐశ్వర్య లక్ష్మి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో తెరకెక్కిస్తున్నారు. కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా వస్తోంది.

## యంగ్ చాప్ నందమూరి తారక రామారావు స్పెషల్ పోస్టర్ విడుదల

# పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన డైరెక్టర్

కబురు సినిమా నవంబర్ 6..ఇ
లెజెండరీ నటుడు ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు నటుడిగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్న విషయం తెలిసిందే. డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్‌ని దీపావళి కానుకగా విడుదల చేసిన విషయం తెలిసిందే. యంగ్ చాప్ నందమూరి తారక రామారావు పుట్టిన రోజు కావడంతో డైరెక్టర్ వైవిఎస్ చౌదరి స్పెషల్ పోస్టర్ తో పాటు స్పెషల్ మెసేజ్ ని తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేశారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ని 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ' బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లోస్టైలిష్ లుక్‌లో ఎన్టీయార్ ఆకట్టుకుంటున్నాడు. అందరికీ నమస్కారం, 'అడవి రాముడు' సినిమాలో విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.'గారి పాత్ర.. అడవికి తిరిగి రాక సందర్భంగా.. 'ఎన్నాళ్లకెన్నాళ్లకెన్నాళ్లకు.. ఎన్నెల్లు తిరిగొచ్చే మాకళ్ళకు..' అని పాడుకుంటూ గూడెం ప్రజానీకం సంబరాలు చేసుకున్న చందాన.. డైనమిక్ డైరెక్టర్ 'వై.వి.ఎస్.చౌదరి'గారి దర్శకత్వంలో మా 'న్యూ టాలెంట్




రోర్స్ ఏ ' సంస్థ.. విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.' గారి ముని మనవడు 'నందమూరి తారక రామారావు'ని కథానాయకుడిగా పరిచయం చేస్తూ.. ఇటీవల విడుదల చేసిన 'షో రీల్'కు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 'తెలుగు' సినిమా ప్రేక్షకులు మరియూ 'నందమూరి' వంశ వీరాభిమానులు, ఇతర 'తెలుగు' కథానాయకుల అభిమానులందరూ 'బ్రహ్మరథం' పట్టారు. అంతేకాకుండా.. 'నందమూరి' కుటుంబానికి సంబంధించిన 'ప్రతి ఒక్కరూ' వ్యక్తిగతంగానూ.. మరియూ శ్రీమతి 'నారా భువనేశ్వరి' గారు, 'కళ్యాణ్ రామ్' గారు, 'నందమూరి తారక రామారావు' గార్లు.. సోషల్ మీడియా ద్వారా.. ఇంకా అనేకమంది సినీ, రాజకీయ, వ్యాపార మరియూ ఇతర రంగాల ప్రముఖులెందరో.. మా 'నందమూరి తారకరామారావు' (ఎన్.టి.ఆర్.)ని ఆశీర్వదిస్తూ, అభినందిస్తూ తమ శుభాకాంక్షలను తెలియజేశారు. మా కథానాయకుడైన 'నందమూరి తారక రామారావు'కి ఇంతటి అత్యద్భుతమైన స్పందన మరియూ ప్రశంసలు అందుతున్న సందర్భంలో.. మా 'న్యూ టాలెంట్ రోర్స్ ఏ' సంస్థ.. ఆనందంతో ఉప్పొంగిపోతూ.. వారందరికీ మా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటోంది. 'భువి' నుంచి వీరందరి ఆశీస్సులతో పాటు.. 'దివి' నుంచీ విశ్వవిఖ్యాత 'ఎన్.టి.ఆర్.'గారు, 'నందమూరి హరికృష్ణ'గారు, 'నందమూరి జానకిరామ్'గార్ల ఆశీస్సులు.. మా కథానాయకునికి, మా సంస్థకి ఎప్పటికీ లభిస్తూనే ఉంటాయి.

# మిస్టర్ బచ్చన్ సినిమాపై రానా సెటైర్లు

కబురు సినిమా నవంబర్ 6..



ఇండియన్ సినీ పరిశ్రమలో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక యూఏఈ రాజధాని అబుదాబిలో గత నెల అంగరంగా వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. కాగా దీనికి సంబంధించిన ఫుల్ వీడియోను ఐఫా నిర్వాహకులు తాజాగా విడుదల చేశారు. ఇక ఈ అవార్డుల వేడుకలో దగ్గుబాటి రానాతో పాటు హనుమాన్ ఫేం తేజ సజ్జా హోస్ట్‌లుగా చేసి సినీ తారలతో పాటు ప్రేక్షకులను అలరించారు. అయితే ఈ వేడుకలో రానా, తేజ సజ్జా రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమాపై పంచ్‌లు వేయగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ ఈ ఏడాది హైయెస్ట్ హై చూసారు లోయెస్ట్ లో కూడా చూసారు. అంటూ అనగా.. తేజ సజ్జా ఉండి.. హైయెస్ట్ హై కల్కి.. మరి లోయెస్ట్ లో అనగానే రానా ఉండి మిస్టర్ బచ్చన్ అంటూ కామెంట్ చేశాడు. దీంతో ఈ సెటైర్ బాగా పేలింది. సోషల్ మీడియాలో కూడా ఎక్కడ చూసిన ఇదే కనిపిస్తుంది. అయితే ఈ విషయం హరీశ్ శంకర్ వద్దకు కూడా చేరగా.. దీనిపై రిప్లయ్ ఇచ్చాడు. ఒక అభిమాని ఈ వీడియోను పోస్ట్ చేస్తూ.. మళ్లీ రవితేజతో హిట్టు ఎప్పుడు కొడతావు అన్న అంటూ హరీశ్ శంకర్‌ను ట్యాగ్ చేశాడు. దీనికి హరీశ్ సమాధానమిస్తూ.. ఎన్నో విన్నాను తమ్ముడు అందులో ఇది ఒకటి. అన్ని రోజులూ ఒకేలా ఉండవు నాకైనా ఎవరికైనా అంటూ రాసుకోచ్చాడు. దీంతో ఇది చూసిన నెటిజన్లు హర్ట్ అయినట్లు ఉన్నాడు అంటూ కామెంట్లు చేస్తున్నారు.

# మూడు భాగాలుగా 'రామాయణ'

## మొదటి భాగం 2026, రెండో భాగం 2027 దీపావళికి

కబురు సినిమా నవంబర్ 6..
రణ్‌బీర్‌కపూర్, సాయిపల్లవి సీతారాములుగా కేజీఎఫ్ యశ్ రావణుడిగా నటిస్తోన్న చిత్రం 'రామాయణ'. అమీర్ ఖాన్‌తో దంగల్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని రూపొందించిన నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా పదికాలాలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయేవిధంగా ఉండేలా మేకర్స్ చాలా కసరత్తు చేస్తున్నారు. మూడు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతుండగా వాటిలో రెండు భాగాల విడుదల తేదీలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. మొదటి భాగాన్ని 2026, రెండో భాగాన్ని 2027 దీపావళికి పాన్ ఇండియాగా థియేటర్లలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా సినిమాలోని నటీనటులు లుక్స్ లీక్‌లు కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతలు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌కు అప్పగించినట్లు సమాచారం.



Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com